# ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రజల సహకారం అవసరం

**ఆక్రమణల తొలగింపులో అందరూ భాగస్వాములు కావాలి**
**మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు**
**అక్రమ రవాణాపై ఉక్కుపాదం**
**ట్రాఫిక్ అంతరాయం లేని గద్వాల నిర్మాణమే లక్ష్యం**
**ట్రాఫిక్ సిఐ ఎం. విద్యాసాగర్**
**గద్వాల మే 29 (వుదయం బ్యూరో)**




గద్వాల పట్టణ అభివృద్ధికి, ప్రజల సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ క్రమశిక్షణ అత్యంత కీలకమని, గద్వాలను ట్రాఫిక్ అంతరాయా లు లేని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు సమిష్టిగా సహకరించాలని గద్వాల ట్రాఫిక్ సీఐ ఎం. విద్యాసాగర్ పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత, అక్రమ రవాణా నియం త్రణకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు. ఆక్రమణలే ట్రాఫిక్ సమస్య లకు ప్రధాన కారణం పట్టణంలోని ప్రధాన రహదారులు, ఫుట్ పాత్ లపై ఏర్పడిన ఆక్రమణలు ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణంగా మారాయని సీఐ పేర్కొన్నారు. ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే అక్రమ నిర్మాణాలు, రోడ్లపైకి విస్తరించిన వ్యాపార కార్యకలాపాలను తొలగించేం దుకు మున్సిపల్ శాఖ చేపడుతున్న చర్యలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రహదారులు ప్రజల సౌకర్యం కోసం ఉన్నవని, వాటిని ఆక్రమించడం వల్ల సామాన్య ప్రజలే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు 18 సంవత్సరాల లోపు ఉన్న మైనర్ల చేతుల్లో వాహనాలు పెట్టడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్లకు వాహనాలు అందజేస్తున్న తల్లిదండ్రులు, సంరక్షకులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల భవిష్యత్తు, ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఈ విషయంలో తల్లి దండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా గద్వాల పరిసర ప్రాంతాల్లో ఇసుక, మట్టి, పీడీఎస్ బియ్యం తదితర వస్తువుల అక్రమ రవాణాపై ట్రాఫిక్ పోలీసు లు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి, సంబంధిత వాహనాలను స్వాధీనం చేసుకునే చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అక్రమ రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా రహదారి భద్రతకు కూడా ముప్పు వాటిల్లు తోందని పేర్కొన్నారు. నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం పట్టణంలో ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ, ప్రమాదాల నివారణ, ప్రజల సుర క్షిత ప్రయాణమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని సీఐ తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల సహకారంతో గద్వాలను ట్రాఫిక్ అంతరాయం లేని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దగలమనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.


# అమ్మ మాట అంగన్వాడి బాటతో చిన్నారుల భవిష్యత్‌కు బలమైన పునాది



**కోనాపూర్ అంగన్వాడి కేంద్రంలో యూనిఫాంల పంపిణీ**
**ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచన**
**దౌల్తాబాద్,మే 30 (వుదయం):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇండస్ట్రియల్ సెక్టార్ లో ఉన్న కోనాపూర్, గొడుగుపల్లి, ముబారస్ పూర్ , తిరుమలపూర్, చెట్ల నర్సం పల్లి తదితర అంగన్వాడి కేంద్రంలో శనివారం చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అందె రుక్మిణి రాజిరెడ్డి, మధ్యల వనజ స్వామి, బండారు లాలయ్య, తదితర సర్పంచులు పాల్గొన్నారు. టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ గిరిజ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. బాల్యంలోనే విద్య, ఆరోగ్యం, పోషకాహారం, సామాజిక నైపుణ్యాల అభివృద్ధి కోసం అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాహారాన్ని అందించడంతో పాటు ప్రాథమిక విద్యను సైతం ప్రభుత్వం సమర్థవంతంగా అందిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని అంగన్వాడి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు సంస్కరణలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. చిన్నారులకు యూనిఫాంలు, పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, విద్యా సామగ్రి వంటి సదుపాయాలను అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సౌకర్యాలు పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ



**దౌల్తాబాద్,మే 30 (వుదయం):**

మండల పరిధిలోని చెట్ల నర్సపల్లి గ్రామంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు సర్పంచ్ దుబాషి లక్ష్మీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ చేశారు. అలాగే కూలీలు ఎండకు ఇబ్బంది పడకుండా పనిస్థలంలో టెంట్ ఏర్పాటు చేసి నీడ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుబాషి లక్ష్మీ మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ కూలీల పాత్ర ఎంతో కీలకమైందని, వారి సంక్షేమానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని, తరచూ నీరు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పనివేళల్లో విశ్రాంతి కోసం టెంట్ ఏర్పాటు చేయడం ద్వారా ఎండ ప్రభావం నుంచి కొంత ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దుబాషి భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని పేరుతో భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నం



**వట్టిపల్లి మే 30 (వుదయం ప్రతినిధి)**

సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల పరిధిలోని ఖదీరాబాద్ గ్రామంలోని సింగూరు ముంపులో 226 ఎకరాల భారీ భూ కబ్జాకు మంత్రి దామోదర రాజనర్సింహా సమీప బంధువు అనిల్ రెడ్డి పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం ఖదీరాబాద్ శివారులో గల సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నల్ల కుంట కొరివి కుంటలను చెడతెరిపి భారీ మిషన్స్ తో ముంపులో రాళ్ళు వేసి ఎఫ్టిఎల్ ను ప్రైవేట్ టూరిజం స్పాట్ మార్చేందుకు మంత్రి దామోదర రాజనర్సింహా బావ మరిది 226 ఎకరాల భారీ భూ కబ్జాకు తెరలేపారని అన్నారు. అంతే కాకుండా అక్కడ కాషాయం జెండాలను ఏర్పాటు చేసి ఏదో గుడి నిర్మాణం పేరుతో ఇరిగేషన్ భూమి కబ్జా చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ విమర్శించారు. సింగూరు ముంపులో దాదాపు 25 గ్రామాల ప్రజలు ప్రాజెక్టు కోసం కట్టు బట్టలతో వేరే ప్రాంతాలకు కన్నీళ్ళతో వెళ్తే ఇప్పుడేమో దామోదర రాజనర్సింహా మాత్రం ఖదీరాబాద్ ఎఫ్టిఎల్ ను పూర్తిగా కబ్జా చేస్తున్నారని అన్నారు. ఓ వైపు రాష్ట్రంలో హైడ్రా పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెరువులను కాపాడుతుంటే సింగూరు ప్రాంతంలో మంత్రి దామోదర రాజనర్సింహా మాత్రం దానికి భిన్నంగా ఎఫ్టిఎల్ కబ్జా చేస్తున్నారని క్రాంతి కిరణ్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వేల కోట్ల రూపాయల విలువైన ఎఫ్టిఎల్ భూమిని కాపాడాలని క్రాంతి కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి రెండు రోజుల్లో సింగూరు ముంపును కాపాడి కబ్జా చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ తరపున సింగూరు ముంపును కాపాడడానికి పెద్ద ఉద్యమమే చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే వెంటా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ బాలికల సంఘాలకు మోడల్ పార్లమెంట్ నిర్వహణ



**ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల సందర్భంగా**

సంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్నేహ (బాలికల) సంఘాల సభ్యులకు మోడల్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, సభాపతి పాత్రలను పోషిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా అనుభవించారు. విధానాలపై చర్చలు జరపడం, బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించడం, ప్రశ్నోత్తరాల సమయాన్ని నిర్వహించడం వంటి పార్లమెంటరీ ప్రక్రియలను అనుకరించారు. కార్యక్రమం ద్వారా చట్టాల రూపకల్పన, పార్లమెంట్ లో చర్చల విధానం, ప్రజాస్వామ్య నిర్వహణ ప్రాముఖ్యతపై బాలికలకు అవగాహన కల్పించారు. అలాగే నాయకత్వ లక్షణాలు, ప్రసంగ నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన, సమస్యల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈ మోడల్ పార్లమెంట్ దోహదపడింది. ప్రజాస్వామ్య విలువలు, సహనం, చర్చల ద్వారా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విద్యార్థినులు అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమం ఉపయోగపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఐ ఒ , అదనపు డి ఆర్ డి ఒ , విద్యాశాఖ, పోలీసు శాఖ అధికారులు, డీపీఎంలు, ఏపీఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అక్షరమాలపై అవగాహన



**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**

నిజాంపేట మండల కేంద్రంలో శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఉల్లాస్ అమ్మకు అక్షరమాల ద్వారా మహిళ సంఘాలలోని సభ్యులకు చదువు నేర్పించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమం పై మహిళలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమం లో ఏపిఎం అశోక్, సీసీ వెంకటరాజ్యం, రవీందర్, ఆపరేటర్ స్వామి మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా నిర్మాణాలు పూర్తి చేయండి



**విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత,**
**గ్రామీణ విద్యార్థులకు ఆధునిక విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యం,**
**పాఠశాలల పునఃప్రారంభం నాటికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి,**
**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**
**నాగర్ కర్నూల్ మే 30 (వుదయం ప్రతినిధి)**

పాఠశాలల పునఃప్రారంభం నాటికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనాల నిర్మాణ పనులను పూర్తిచేసి విద్యార్థుల వినియోగానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలంలోని పోల్కంపల్లి, వంగూరు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనాల పనులను శనివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల భవన నిర్మాణం, తరగతి గదులు, లైబ్రరీ, ఆటస్థలాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వసతులు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటును పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనుల పురోగతిని ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్న ఈ విద్యాసంస్థల్లో ప్రతి నిర్మాణం నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ సామగ్రి నాణ్యత, భవనాల భద్రతా ప్రమాణాలు, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా తరగతి గదుల రూపకల్పన వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ-.... రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు నిర్మాణ పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం నిర్మాణ ప్రదేశంలో పనిచేస్తున్న అధికారులతో సమావేశమై పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి పాఠశాలలను విద్యార్థుల వినియోగానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్, కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి, శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం



**పోషకాహార లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి,**
**గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలి,**
**"అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించిన,**
**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**
**నాగర్ కర్నూల్ మే 30 (వుదయం ప్రతినిధి)**

తల్లి, శిశు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, నమోదు వివరాలు తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ వారికి అవసరమైన పోషకాహారం, వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్నారుల ఎదుగుదల, బరువు, ఎత్తు వంటి వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేసి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పోషకాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గర్భిణీలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలింతలు, గర్భిణీలు పోషకాహారంపై అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందర్శన సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులు, హాజరు పట్టికలు, గుడ్లు, పోషకాహార నిల్వలు, పంపిణీ విధానాలను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్రానికి వచ్చిన గర్భిణీలు, బాలింతలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లి, శిశు ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పిస్తూ ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం



**పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులు**
**ఘనంగా సన్మానించిన గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘం**
**గజ్వేల్, : వుదయం**

గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సత్యసాయి మందిరంలో విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 202526 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బ్రాహ్మణ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. దాచవరం విజయరామ శర్మ (573 మార్కులు) ప్రథమ బహుమతి, రేబల్లి శర్మద (570 మార్కులు) ద్వితీయ బహుమతి సాధించారు. ఇంటర్మీడియట్ విభాగంలో శాస్త్రుల యశస్విని (983 మార్కులు) ప్రథమ, దేవునూరి అర్చన (964 మార్కులు) ద్వితీయ, శాస్త్రుల మనస్విని (925 మార్కులు) తృతీయ స్థానాల్లో నిలిచి బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు శంకర శర్మ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు గత ఏడాది నుండి ఈ నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఇతర విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచి, వారికి స్ఫూర్తిగా నిలుస్తాయని కార్యదర్శి రవీందర్ రావు అభిప్రాయపడ్డారు. కార్యక్రమ సమన్వయకర్త, ఉపాధ్యక్షులు విశ్వేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. పురస్కారాలు అందుకున్న విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేయగా, వారి తల్లిదండ్రులు బ్రాహ్మణ సంఘం కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జితేందర్ రావు, రాష్ట్ర బాధ్యులు రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు వరదాచారి, నరసింహ రామ శర్మ, వాసవా చారి, మోతె మధు, ఆర్. మధుసూదన్, ప్రవీణ్, రాజేశ్వర శర్మతో పాటు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ వెంకటేశం, వెంకట నరసింహా రెడ్డి, లింగం మరియు పెద్ద సంఖ్యలో బ్రాహ్మణ బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**గ్రామీణాభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి,**
**వరి కొనుగోలు కేంద్రాల తనిఖీ,**
**రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి,**
**ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన,**
**ఉప్పునుంతల మండలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్రస్థాయి పరిశీలన,**
**జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,**
**నాగర్ కర్నూల్ మే 30 (వుదయం ప్రతినిధి)**



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. శనివారం ఉదయం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలను సందర్శించిన కలెక్టర్ వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించారు. ముందుగా మామిళ్ళపల్లి గ్రామంలోని చెరువు కట్టపై కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి, పనుల నాణ్యత, కార్మికుల హాజరు, వేతనాల చెల్లింపులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా పనులను మరింత సమర్థవంతంగా జూన్ 1వ తేదీ నాటికి జిల్లాలో మొదటి విడత జనగణన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. తదనంతరం మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకం, చెల్లింపుల విధానంపై వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడంతో పాటు రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు, నిల్వ ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర పొందేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ఎంపిక చేసిన మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అంతకుముందు మామిళ్ళపల్లి గ్రామంలోని పురాతన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యతపై ఆలయ అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# భూసారాన్ని పెంచి అధిక ఆహార ఉత్పత్తులకు సహకరించాలి

**--- రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబాకు ఘన సన్మానం**
**---రాష్ట్ర అధ్యక్షులు వినయ్ సుధర్**
**నారాయణపేట మే 30 (వుదయం ప్రతినిధి)**

భూసారాన్ని పెంచి అధిక ఆహార ఉత్పత్తులకు రైతులు సహకరించాలని భారతీయ గ్రామీణ దాక కర్మ చారి సాంగ్ రాష్ట్ర అధ్యక్షులు వినయ్ సుధర్ అన్నారు. నారాయణపేట గోశాలను ఆయన శనివారం సందర్శించి భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబాను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూసారాన్ని పెంచి అధిక ఆహార ఉత్పత్తులకు ప్రోత్సాహం అందే విధంగా రైతు సంఘాలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వేంకోబా సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్య ఆవులని ఉచితంగా దానమిచ్చి ప్రోత్సహించినందుకు శాలువతో సన్మానించారు. ఈ ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయము ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ధాన్యాన్ని పండించడంలో గోమాత పాత్ర భూమాతకు ఎంతో అవసరం ఉన్నందున గోవుసంతతులను పరిరక్షించుకొని పాలు పెరుగు వెన్న గోమూత్రము గోమయము ద్వారా ఎన్నో ప్రయోజనా రెడ్డి, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ఉద్యాన శాఖ ఉట్కూరు ,నారాయణపేట ,దామరగిద్ద ,శీలం మానికి రెడ్డి భారతీయ కిసాన్ సాంగ్ మాజీ గ్రామ అధ్యక్షులు గవినోల సంజీవ్ రెడ్డి,ఉడుముల గిద్ద పెద్దింటి నాగప్ప, సజనాపురం మంగలి నరసప్ప , పగటి మారి నరసింహారెడ్డి, కురువ మల్లేష్ , జిల్లా బి కే ఎస్ కోశాధికారి పటేల్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో ఘనంగా కిశోర బాలికల 'మాక్ పార్లమెంట్'

**మహిళా వారోత్సవాల ముగింపు సందర్భంగా విశేష స్పందన**
**చట్టసభల ప్రతినిధులుగా రాణించిన బాలికలు**
**'ఉల్లాస్' మహిళలు, స్నేహ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు**
**సిద్దిపేట, మే 30 (వుదయం బ్యూరో)**

మహిళా వారోత్సవాలలో భాగంగా శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో నిర్వహించిన కిశోర బాలికల 'మాక్ పార్లమెంట్' కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది. బాలికల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్యా గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిశోర బాలికలు విద్య, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. బాలికలు తమ హక్కులను తెలుసుకుని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను కిశోర బాలికలు పాల్గొన్నారు. బాలికలు స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నేతలు మరియు వివిధ ప్రజా ప్రతినిధుల పాత్రల్లో ఒదిగిపోయారు. బాల్య వివాహాల నిర్మూలన, పోషకాహార లోపం, బాలల హక్కులు, మహిళల భద్రత వంటి పలు సామాజిక అంశాలపై సభలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రతిపక్ష పాత్రల్లోని బాలికలు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించగా, మంత్రుల పాత్రల్లోని బాలికలు అంతే చాకచక్యంగా సమాధానాలు ఇచ్చి సభను రక్తికట్టించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరుపై వారు కనబరిచిన ప్రతిభ అధికారులను అబ్బురపరిచింది. ఈ సదస్సులో పాల్గొన్న ADRDO రోనాల్డ్ సుధీర్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రిన్సిపాల్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, జిల్లా ఏపీఎంలు, ఎన్జీవో ప్రతినిధులు బాలికలకు పలు అంశాలపై మార్గదర్శనం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పోషకాహార ప్రాధాన్యత, చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమ నైపుణ్యం కనబరిచిన బాలికలకు అధికారులు మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. మహిళా సంక్షేమ వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శనివారం భారీ ర్యాలీలు నిర్వహించారు. వివిధ కారణాల వల్ల చదువు మధ్యలో ఆపేసి, ప్రభుత్వ ఉల్లాస్' ప్రోగ్రాం ద్వారా తిరిగి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించిన మహిళలు ఈ ర్యాలీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారితో పాటు కిశోర బాలికల స్నేహ సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఏపీఎంలు, సీసీలు, వీఓఏలు, మహిళా సంఘాల పదాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా చైతన్యాన్ని చాటారు. ప్రభుత్వం తమ కోసం ఇలాంటి వినూత్న శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల కిశోర బాలికలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రశ్నించే తత్వాన్ని, ప్రభుత్వ శాఖల బాధ్యతలను, హక్కులను తెలుసుకునేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగపడిందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు.

# ధాన్యం దిగుమతుల్లో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





కాటారం మే 30(వుదయం ప్రతినిధి) జిల్లాలో ధాన్యం దిగుమతుల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం కాటారం మండలం రేగులగూడెంలోని రుద్ర జిన్నింగ్ మిల్, మీనాక్షి ఆగ్రో జిన్నింగ్ మిల్‌లలో జరుగుతున్న ధాన్యం దిగుమతి ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, వారి పంటకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం దిగుమతులలో జాప్యం లేకుండా అవసరమైన హమాలీలను అందుబాటులో ఉంచి అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. లారీల కొరత తలెత్తకుండా ఉండేందుకు ఇసుక రవాణాకు ఉపయోగించే లారీలను కూడా ధాన్యం రవాణాకు వినియోగించాలని తెలిపారు. ఈ మేరకు టీఎస్ఎండీసీ ప్రాజెక్టు అధికారి రామకృష్ణకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఇసుక రవాణా లారీల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ధాన్యం నిల్వల కోసం రైస్ మిల్లులతో పాటు అదనంగా ఐదు ప్రాంతాల్లో గోదాములు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని వెంటనే కాంటా నిర్వహించి, ఆలస్యం చేయకుండా లారీల ద్వారా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కీలకమైన ట్యాబ్ ఎంట్రీలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం సేకరణ, రవాణా, నిల్వ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



నల్గొండ, మే 30: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం హమాలి కార్యాలయం వద్ద సీఐటీయూ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి సలీం జెండాను ఆవిష్కరించి కార్మిక ఉద్యమాల చరిత్ర, సీఐటీయూ పోరాటాల ప్రాధాన్యతను వివరించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, లకపాక రాజు, జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, గంజి రాజేష్, ఆవురేష్ మారయ్య, బొమ్మకంటి లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# మూడో డిస్కం ఏర్పాటు రైతు మెడకు ఉరితాడు

## – మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్



సూర్యాపేట మే:30(వుదయం ప్రతినిధి) తెలంగాణ రైతాంగం పాలిట ఉరితాడుగా మారనున్న మూడో డిస్కం ఏర్పాటును బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో రైతుల పక్షాన పార్టీ ముందుండి పోరాడుతుందని బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం సూర్యాపేటలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, ఉచిత విద్యుత్, ధాన్యానికి మద్దతు ధర వంటి రైతు అనుకూల పథకాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. "రైతుల మోటార్లకు మీటర్లు పెట్టక తప్పదని, అందుకే మూడో డిస్కం పెడతామని విద్యుత్ నియంత్రణ మండలి ముందు చెప్పడం రైతులను నిలువునా మోసం చేసే ప్రయత్నం. కరెంటు వాడకం తెలియదని సాకు చెప్పి మీటర్లు పెట్టడం సిగ్గుచేటు. తన మెడపై తలకాయ ఉన్నంత వరకు రైతు మోటార్లకు మీటర్లు పెట్టనివ్వనని కేసీఆర్ స్పష్టం చేశారు'' అని లింగయ్య యాదవ్ అన్నారు. మీటర్ల పేరుతో రైతుల మెడకు ఉరితాడు బిగిస్తూ, 10 నుంచి 15 వేల కోట్ల రూపాయల వ్యాపారాన్ని అదానీ, అంబానీలకు అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తి పడుతోందని ఆరోపించారు. ఇప్పటికే ఉన్న రెండు డిస్కంలపై రూ. 54 వేల కోట్ల అప్పు ఉందని, కొత్త డిస్కం ఏర్పాటు ఉచిత విద్యుత్ రద్దుకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ నియంత్రణ మండలి సమావేశంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి "రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదు, 3 గంటలు చాలు" అని మాట్లాడటం రైతులను ఆగ్రహానికి గురి చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోళ్లపై మాట్లాడుతూ, 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనాల్సి ఉండగా 55 లక్షల టన్నులతో ఆగి, వారంలోనే కొనుగోలు కేంద్రాలు మూసివేస్తామనడం సరికాదన్నారు. 2023లో కేసీఆర్ 95 లక్షల టన్నుల ధాన్యాన్ని కొని రైతుల ఇంటికే డబ్బులు పంపించారని గుర్తు చేశారు. మిల్లర్లు తాలు, బస్తాల పేరుతో ఇబ్బంది పెడుతుంటే ప్రభుత్వం చూస్తూ కూర్చోవడం అవినీతికి నిదర్శనమన్నారు. వెంటనే ప్రతి గింజ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకుడు ఉప్పల ఆనంద్ పాల్గొన్నారు.

# మొద్దులగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రావు రఘు ఎన్నిక

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తా రావు రఘు



దమ్మపేట మే 30 (వుదయం ప్రతినిధి ): దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో ఏకగ్రవంగా రావు రఘు నీ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా రావు రఘు మాట్లాడుతూ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, నిత్యం పార్టీ క్యాడర్ మరియు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులకు అందే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పార్టీకి ఉపయోగపడే విధంగా క్షేత్రస్థాయిలో
ప్రచారం చేస్తానని,
శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారి ఆదేశాలను తూచాతప్పకుండా అమలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మొద్దుల గూడెం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# గిరిజన విద్యార్థుల పోషకాహార భద్రతకు ఐటీడీఏ ప్రత్యేక చర్యలు

## ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలకు కూరగాయలు, పండ్లు, స్కిన్లెస్ చికెన్ సరఫరాకు సీల్డ్ టెండర్ల ఆహ్వానం

## అర్హత కలిగిన సరఫరాదారులు ముందుకు రావాలి -- ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



భద్రాచలం, మే 30(వుదయం ప్రతినిధి)గిరిజన ప్రాంతాల్లో విద్యనభ్యసిస్తున్న వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన ఆహారం అందించాలనే లక్ష్యంతో ఐటీడీఏ భద్రాచలం కీలక నిర్ణయం తీసుకుంది. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాల పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, గిరిజన వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు అవసరమైన కూరగాయలు, అరటిపండ్లు మరియు స్కిన్లెస్ చికెన్ సరఫరా చేయుటకు ఆసక్తి కలిగిన అర్హత గల సరఫరాదారుల నుండి సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శనివారం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, శారీరక మరియు మానసిక వికాసానికి సమతుల ఆహారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా ప్రతిరోజూ నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో సరఫరా వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు టెండర్ ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు. ప్రస్తుతం గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలలో వేలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తూ నివాసం ఉంటున్నారు. వీరికి ప్రతిరోజూ తాజా కూరగాయలు,

పండ్లు, ప్రోటీన్ ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియలో పాల్గొనదలచిన వారు రూ. 2,000/– విలువైన డిమాండ్ డ్రాఫ్ట్‌ను "ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం" పేరున ఎస్‌బీఐ భద్రాచలం శాఖలో చెల్లుబాటు అయ్యే విధంగా సమర్పించి టెండర్ దరఖాస్తులను పొందవచ్చని తెలిపారు. టెండర్ ఫారాలు మే 31, 2026 నుండి జూన్ 5, 2026 వరకు కార్యాలయ పనివేళల్లో ఉపసంచాలకుల కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. సరఫరాదారులు తమ దరఖాస్తులతో పాటు ధారవత్తు సొమ్మును తప్పనిసరిగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జతపరచాలని పేర్కొన్నారు. కూరగాయల సరఫరాకు రూ. 50,000/–, పండ్ల సరఫరాకు రూ. 50,000/–, స్కిన్లెస్ చికెన్ సరఫరాకు రూ. 50,000/– చొప్పున డిపాజిట్ చేయాల్సి ఉంటుందని వివరించారు. సామాజిక న్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన సరఫరాదారులకు ధారవత్తు డిపాజిట్‌లో 20 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియలో పాల్గొనే వారు తప్పనిసరిగా ఫ్రాంచీ కార్డు, ×చీ/+టూ నమోదు పత్రాలు, బ్యాంకు ఖాతా, స్వంత వ్యాపార స్థలం లేదా దుకాణం కలిగి ఉండాలని స్పష్టం చేశారు.

అంతేకాకుండా ఉమ్మడి భద్రాద్రి జిల్లాకు చెందిన వారై ఉండాలని నిబంధనల్లో పేర్కొన్నారు. సరఫరాదారుల ఆర్థిక స్థితి, గత అనుభవం, నాణ్యత ప్రమాణాలు, సరఫరా సామర్థ్యాలను పరిశీలించిన తరువాత మాత్రమే ఎంపిక జరుగుతుందని వెల్లడించారు. టెండర్ దరఖాస్తులను జూన్ 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్‌లో వేయాలని సూచించారు. అనంతరం జూన్ 6వ తేదీ ఉదయం 11 గంటలకు టెండర్లను అధికారికంగా తెరిచి పరిశీలించనున్నట్లు తెలిపారు. టెండర్ కమిటీ సిఫారసుల ఆధారంగా ప్రాజెక్టు అధికారి తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, సరఫరా చేసే ప్రతి వస్తువు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. నాణ్యత లేని వస్తువులు సరఫరా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఒప్పందాన్ని రద్దు చేసే అవకాశం కూడా ఉంటుందని హెచ్చరించారు. గిరిజన విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఈ టెండర్ ప్రక్రియ దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హత కలిగిన సరఫరాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టెండర్ ప్రక్రియలో పాల్గొనాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ కోరారు. "గిరిజన విద్యార్థుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం నాణ్యమైన ఆహార సరఫరాకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. పారదర్శక టెండర్ విధానం ద్వారా ఉత్తమ సరఫరాదారులను ఎంపిక చేసి విద్యార్థులకు మెరుగైన సేవలు అందించనున్నాము" అని ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.

# పెంచిన డీజిల్ తగ్గించాలని నిరసన ప్రదర్శన సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్




సత్తుపల్లి మే 30 (వుదయం ప్రతినిధి ) సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ,వంట గ్యాస్. నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని సత్తుపల్లి అంబేద్కర్ సెంటర్ నుంచి బోస్ బొమ్మ వరకు ప్రదర్శన నిర్వహించటం జరిగింది రింగ్ సెంటర్ లో నిరసన కార్యక్రమం ఉదేశించి ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంథా) పార్టీ జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్ మండల కార్యదర్శి తాటి రాజు మాట్లాడుతూ ....కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ,ధరలు విపరీతంగా పెంచిందని ,పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని, అంతర్జాతీయ మార్కెట్లో క్రూడల్ ఆయిల్ ధరలు తగ్గినా కూడా భారతదేశంలో ఆయిల్ ధరలు తగ్గించడం లేదని, పెట్రోల్ ,డీజిల్ పంట గ్యాస్. నిత్యవసర సరుకులు ధరలు పెరగటం వలన పేద, మధ్యతరగతి వర్గాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెట్రోల్, డీజిల్ ,వంట గ్యాస్ ధరలను తగ్గించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు సమరు ధరలు పెరగ వంటు చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల అయిపోయిన తర్వాత వరుసగా మూడుసార్లు పెట్రోల్ ధరలు డీజిల్ ధరలు పెంచడం జరిగిందని దీనివలన నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని సామాన్యుని బతకలేని స్థితిలో కి ప్రభుత్వాలు నెటవేయటం జరుగుతుందనివారు అన్నారు. వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధర లను తగించాలని, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు ఎస్ కే ఆదం, నాగ ప్రసాదు, నెక్కొండ అలివేలు, సున్నం కృష్ణ, సురేష్,వెంకటమ్మ, గంట నారాయణ,బుల్లెమ్మ, దుర్గ, చెల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# 26వ వార్డులో రూ.2 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

కోదాడ, మే 30(వుదయం )

పట్టణంలోని 26వ వార్డులో రూ. 2 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం కౌన్సిలర్ నేహా నాజ్ శంకుస్థాపన చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్‌తో కలిసి కల్వర్టు నిర్మాణం, మిషన్ భగీరథ గుంతల పూడ్చివేత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నేహా నాజ్ మాట్లాడుతూ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కల్వర్టు నిర్మాణంతో స్థానికుల ఇబ్బందులు తొలగుతాయని, పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షమీ, కాజా భాయ్, బాబా, ఉద్దండు, బాషుమియా, బాగ్దాద్, నాసిర్, గురునాథం, సుజావుద్దీన్, బడే మియా, మున్ని, మౌలానా, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# మీరు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పత్రికా కథనం ఇలా రూపొందించవచ్చు

## వయోవృద్ధ దంపతులను ఇంటి నుంచి వెళ్లగొట్టిన కుమారుడు, కోడళ్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు





నల్లగొండ, మే 30: తమ సొంత ఇంటిని కుమారుడు, కోడళ్లు ఆక్రమించుకుని తమను ఇంటి నుంచి వెళ్లగొట్టారని ఆరోపిస్తూ అనుముల మండలానికి చెందిన వయోవృద్ధ దంపతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

మాదారిగూడెం గ్రామానికి చెందిన ఈరటి రాములు (80), ఈరటి మారమ్మ (75) కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో తమ గోడును వివరించారు. 1991లో అనుముల గ్రామ శివారులో 517 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి, అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్నట్లు తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం రూ. 22.50 లక్షల మేర అప్పులు తీసుకున్నామని పేర్కొన్నారు.

అయితే తమ మొదటి కుమారుడి భార్య ఈరటి ఎల్లమ్మ, ఆమె కుమారుడు ఈరటి శివ, మూడవ కుమారుడు ఈరటి శంకర్, కోడలు ధనమ్మ కలిసి తమను ఇంటి నుంచి బలవంతంగా వెళ్లగొట్టి ఇంటిని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఇంటిని ఖాళీ చేయాలని పలుమార్లు కోరినా స్పందించకపోగా, బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. ఇంటి నిర్మాణం కోసం తీసుకున్న అప్పులను చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అప్పుదారుల ఒత్తిడి రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. అప్పులు తీర్చేందుకు ఇంటిని విక్రయించాలని భావిస్తున్నప్పటికీ, ఇంటిని ఆక్రమించుకుని ఉన్న వారు ఖాళీ చేయడం లేదని పేర్కొన్నారు.

ఈ విషయమై హాలియా పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రెండవ కుమారుడు ఈరటి జానయ్య వద్ద ఆశ్రయం పొందుతూ జీవిస్తున్నామని తెలిపారు. కాబట్టి తమ సొంత ఇంటిని తిరిగి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత వ్యక్తుల నుంచి తమకు రక్షణ కల్పించాలని, చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను వయోవృద్ధ దంపతులు కోరారు. గతంలో పెద్దల సమక్షంలో ఇల్లు ఖాళీ చేస్తామని రాతపూర్వకంగా ఇచ్చిన పత్రం నకలును కూడా ఫిర్యాదుకు జత చేసినట్లు తెలిపారు. గమనిక: ఈ కథనం ఫిర్యాదుదారుల ఆరోపణల ఆధారంగా రూపొందించబడింది. సంబంధిత వ్యక్తుల స్పందన లేదా అధికారుల విచారణ అనంతర వివరాలు అందుబాటులోకి వస్తే వాటిని కూడా ప్రచురించడం సమతుల్య జర్నలిజం పరంగా అవసరం.

# ఫుడ్ సేఫ్టీ చట్టం ఉల్లంఘించిన వారిపై కొరడా

## నల్గొండ జిల్లాలో రూ.7.91 లక్షల జరిమానా

నల్గొండ, మే 30: ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం--2006 నిబంధనలను ఉల్లంఘించిన వివిధ ఆహార వ్యాపార సంస్థలపై నమోదైన 20 అడ్జుడికేషన్ కేసుల్లో మొత్తం రూ. 7.91 లక్షల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. నల్గొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్ కేసులను విచారించి జరిమానాలు విధించారు. రిటైల్ దుకాణాలు, హోటళ్లు, కిరాణా షాపులు, ఆహార తయారీ యూనిట్లు, పాల సేకరణ కేంద్రాలు, బేకరీలకు సంబంధించిన కేసులను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో నిర్వహించిన తనిఖీల్లో ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన వ్యాపారులపై కేసులు నమోదు చేసి, సంబంధిత ఆధారాలను అడ్జుడికేటింగ్ అధికారికి సమర్పించినట్లు అధికారులు వెల్లడించారు. విచారణ సందర్భంగా సహాయ ఆహార నియంత్రణ అధికారి వి. జ్యోతిర్మయి, జిల్లా ఆహార భద్రతాధికారి ఎన్. శివశంకర్ రెడ్డి హాజరై కేసుల వివరాలను సమర్పించారు. ఈ సందర్భంగా సహాయ ఆహార నియంత్రణ అధికారి వి. జ్యోతిర్మయి మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహార పదార్థాలను అందించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ బాధ్యత అని అన్నారు. వ్యాపారులు తమ వ్యాపారానికి అనుగుణంగా తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందాలని, ఆహార భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.